ర్యాలీకి భారీగా తరలిరండి

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ

కులకచర్ల, ఆగస్టు 11: రేపు హైదరాబాద్‌లో నిర్వహించే ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం కులకచర్ల మండల కేంద్రంలో కులకచర్ల, దోమ మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ పిలుపు మేరకు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ మాదిగ, సీనియర్ నాయకులు వెంకట్ రాములుమాదిగ, ఎల్లయ్య, వెంకటయ్య, బిచ్చన్న, రవి కుమార్, దోమ మండల నాయకులు బైడ్ల వెంకటేశ్, శ్రీకాంత్ మాదిగ, సాయి కుమార్, ప్రశాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై త్వరలో పాపన్నగౌడ్ విగ్రహం

- ఈనెల 18న గ్రామగ్రామాన పాపన్న జయంతి నిర్వహించాలి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

అభివాదం చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, జోగి రమేశ్ గౌడ్

రవీంద్రభారతి, ఆగస్టు 11: బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని త్వరలో ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేస్తామని, ఈనెల 18 తేదీ నుంచి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకొని గ్రామగ్రామాన వేడుకలు నిర్వహించాలని బీసీ సంక్షేమశాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో జైగౌడ్ ఉద్యమ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జైగౌడ్ ఉద్యమ జాతీయ అధ్యక్షుడు వట్టికూట రామారావుగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, ఏపీ మాజీ మంత్రి జోగి రమేశ్‌గౌడ్ పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ.. పాపన్నగౌడ్ గౌడ్ కులానికే కాదు బహుజనులందరికీ గొప్ప నాయకుడని, బహుజన రాజ్యం కోసం నిజాం పాలకులపై పోరాడిన గొప్ప పోరాటయోధుడని, పాపన్నగౌడ్‌ను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లో ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. బహుజన రాజ్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహనీయుడు పాపన్నగౌడ్ అని, పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అమల్లోకి తెచ్చామని, గౌడ భవన్‌కు కోకాపేటలో ఐదు కోట్ల విలువైన భూమిని కేటాయించామని తెలిపారు. పార్టీలకతీతంగా బహుజన వీరుడు పాపన్నగౌడ్ జయంతిని నిర్వహించాలన్నారు. గౌడ కులస్తులకు వైన్ షాపుల్లో 15 రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జైగౌడ్ జాతీయ అధ్యక్షుడు వట్టికూట రామారావుగౌడ్, బీజేపీ రాష్ట్ర నేత తూళ్ళ వీరేందర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, సిల్వేర్ నారాయణగౌడ్, రాజ్‌కుమార్ గౌడ్, వివిధ రాష్ట్రాల గౌడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తాండూరు, ఆగస్టు 11: విజయ విద్యాలయ హై స్కూల్ లో 1985-86 పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. అప్పటి ఉపాధ్యాయులు నారాయణ, సిద్ధన్న, లలిత తదితర ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా 50 మంది పేద విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫామ్, దుస్తులు పంపిణీ చేశారు. నాలుగు దశాబ్దాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకొని పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

కార్గో సర్వీస్ కేంద్రం ప్రారంభం

కులకచర్ల, ఆగస్టు 11: మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో ఆదివారం పరిగి టీజీఎస్ ఆర్టీసీ నుంచి కార్గో సర్వీస్ కేంద్రాన్ని గ్రామ పెద్దలు, ఆర్టీసీ సిబ్బంది ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముజాహిద్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ చంద్రభూపాల్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, ఆనంతయ్య, శ్యామ్ రావు, అరవింద్, చంద్రయ్య, వెంకటయ్య, వెంకటేశ్, షర్ఫొద్దీన్, కార్గో ఇన్‌చార్జి విశ్వనాథ్, వసంత్, రాజు పాల్గొన్నారు.

పూడూరు, ఆగస్టు 11 : మండల పరిధిలోని మీర్జాపూర్ గ్రామంలో రెండోసారి పీర్ల పండుగను జరుపుకున్నారు. ఐదు రోజుల క్రితం హసన్, ఉషన్ పీర్లను గ్రామంలోని పీర్ల మసీదులో ఉంచి పూజలు చేసి, ఆదివారం ఊరేగింపు తీశారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు నూతన దుస్తులను ధరించి పీర్లకు కుడుక బెల్లం సమర్పించారు. పురుషులు అలవా అడగ, మహిళలు ఆశన్న ఉష అన్న పాటలతో నృత్యాలు చేస్తూ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అష్టల్, వి మల్లేష్, మాజీ సర్పంచ్ అశోక్, రాజుగౌడ్, సురేష్, సుభాశ్. జంగయ్య, మక్బూల్ తదితరులు ఉన్నారు.

దారి దోపిడీ ముఠా అరెస్టు

కార్వాన్, ఆగస్టు 11: దారి దోపిడీకి పాల్పడుతున్న ఓ ముఠాను గుడిమల్కాపూర్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. కుల్సంపుర ఏసీపీ మునావర్ అలీ, గుడిమల్కాపూర్ ఇన్‌స్పెక్టర్ భైరి రాజు వివరాలు వెల్లడించారు. పవన్(21), దాస్ వంశీ కృష్ణ(21), స్టీవెన్ (21)తోపాటు బాలుడు (17) .. వీరంతా చిన్ననాటి స్నేహితులు. వీరంతా గంజాయికి అలవాటుపడి, డబ్బుల కోసం నేరాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే గతనెల జూలై 28న పవన్, దాస్ కలిసి రేతిబౌలి పిల్లర్ నంబర్- 35 సమీపంలో ఓ ఆటోను ఆపి.. ట్రైన్ టైం అయ్యిందని చెప్పి వెంటనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లాలని కోరారు. ఆటో డ్రైవర్ అంగీకరించి.. ఇద్దరిని కూర్చోబెట్టుకొని బయలుదేరాడు. సికింద్రాబాద్‌కు వెళ్లే క్రమంలో రాణిగంజ్ వరకు చేరుకోగానే ఆటోని ఆపారు. అదే సమయంలో వీరి ఆటో వెనుక ఒక ఇన్నోవా కారు వచ్చి ఆగింది. వెంటనే అందులో నుంచి స్టీవెన్‌తో పాటు బాలుడు దిగాడు. మొత్తం నలుగురు కలిసి ఆటో డ్రైవర్‌ను తమ కారులోకి బలవంతంగా ఎక్కించుకొని తిరుమలగిరి వైపు వెళ్లారు. ఓ ఖాళీ స్థలంలోకి తీసుకువెళ్లి అతడి నుంచి రూ.7,800 నగదు, చేతికి ఉన్న రెండు వెండి ఉంగరాలు, మెడలోని వెండి చైన్‌తో పాటు ఆటో డ్రైవర్ ఫోన్‌లోని గూగుల్ పే నుంచి మరో వెయ్యి రూపాయలు తీసుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులు నలుగురిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో సబ్ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ బాషాతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

చేపలు పట్టేందుకు వెళ్లి మృతి

మృతుడు దశరథ్ (ఫైల్)

శేరిలింగంపల్లి, ఆగస్టు 11: చాపలు పట్టేందుకు చెరువులోకి దిగిన ఓ కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం.. కర్ణాటకకు చెందిన తిప్పమ్మ, దశరథ్ దంపతులు. బతుకుదెరువు కోసం నగరానికి వలసొచ్చి గోపన్‌పల్లి ఎన్టీఆర్‌నగర్‌లో ఉంటున్నారు. భార్యాభర్తలిద్దరూ కూలీలు. ఆదివారం దశరథ్ ఇంటి దగ్గర ఉండగా.. తిప్పమ్మ కూలీ పనులకు వెళ్లింది. ఇంటి వద్ద ఖాళీగా ఉన్న దశరథ్ (35) ఎన్టీఆర్‌నగర్ కాలనీకి సమీపంలో ఉన్న తాజ్‌నగర్ చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. నీటిలోకి దిగిన అతడి కాళ్లకు వల తట్టుకుని పెద్దగా కేకలు వేస్తూ చెరువు నీటిలో మునిగిపోయాడు. కేకలు విన్న స్థానికులు చెరువులోకి దిగి దశరథ్‌ను బయటకు తీశారు. అప్పటికే అతడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. తిప్పమ్మ ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కులకచర్ల, ఆగస్టు 11: మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామస్తుడు రేణి పెద్ద ఆంజనేయులు ఆదివారం అనారోగ్యంతో మరణించాడు. గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కురుం పల్లి నర్సింహులు అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వడ్డె చిన్న వెంకటయ్య, ధ్యానమోని రాములు, కామారం రాములు, కామారం ఆంజనేయులు, రేణి చిన్న రాములు, మేకల నర్సయ్య, రేణి లక్ష్మయ్య, రేణి మొగులయ్య, రేణు చిన్న అంజయ్య, రేణి బాలకృష్ణ, గాదె రామయ్య, రేణి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ దొంగలు సహా రిసీవర్ అరెస్ట్

సిటీబ్యూరో, ఆగస్టు 11 (నమస్తే తెలంగాణ): సెల్‌ఫోన్లను దొంగిలిస్తున్న ఇద్దరు నేరస్తులు సహా వాటిని కొనుగోలు చేస్తున్న రిసీవర్‌ను కూడా సీసీఎస్ స్పెషన్ జోనల్ క్రైమ్ టీమ్ అరెస్ట్ చేసింది. నిందితుల వద్ద నుంచి 25 ఫోన్లు రికవరీ చేసింది. మల్లెపల్లికి చెందిన ఉప్పడి దయ, మహ్మద్ జహంగీర్ స్నేహితులు. మహ్మద్ జహంగీర్‌పై గతం లోనూ కేసులు ఉన్నాయి. ఇద్దరు కలిసి సెల్‌ఫోన్లను అపహరిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సీసీఎస్ స్పెషల్ క్రైమ్ టీమ్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి టీమ్ ఈ ఇద్దరిని అరెస్టు చేసింది. దొంగిలించిన సెల్‌ఫోన్లను అపహరిస్తున్న కాచిగూడకు చెందిన వినోద్‌కుమార్ తివారీని కూడా అరెస్ట్ చేసినట్లు సీసీఎస్ డీసీపీ శ్వేత తెలిపారు.

రాజీకని పిలిచి దాడి

బండ్లగూడ, ఆగస్టు 11: భార్యాభర్తల మధ్య రాజీ విషయమై మాట్లాడుకుందాం.. అని పిలిచి వారిపై దాడి చేసిన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కిషన్‌బాగ్‌కు చెందిన ఎండి.అల్తాఫ్, అతడి భార్య మధ్య వచ్చిన విబేధాల కారణంగా కొంత కాలంగా దూరంగా ఉంటున్నారు. అల్తాఫ్ సోదరి చింతల్‌మెట్‌లో ఉంటున్నది. అల్తాఫ్ అత్తాగారిల్లు కూడా అక్కడే ఉంది. అయితే, శనివారం భార్యాభర్తల మధ్య రాజీ పేరుతో పిలిచారు. దీంతో ఇరువురు కలిసి మాట్లాడుకుంటుండగా ఒక్కసారిగా మహిళలు పెద్ద అరుపులతో బయటకు వచ్చి కేకలు వేశారు. దీంతో అక్కడే ఉన్న యూసఫ్ పహల్వాన్ ఇంట్లోకి వెళ్లి.. వారిపై దాడి చేశాడు. ఈ దాడిలో నాలుగురు మహిళలలో పాటు ఇద్దరికి గాయాలైనట్లు తెలిపారు. ఎండీ అల్తాఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

దేవుళ్ల పాత ఫొటోల సేకరణ విజయవంతం

అమీర్‌పేట్, ఆగస్టు 11: ఆర్యవైశ్య కమ్యూనిటీ ఇంటర్నేషనల్(ఏవీసీఐ)ఆధ్వర్యంలో ఆదివారం సనత్‌నగర్ హనుమాన్ దేవాలయ ఆవరణలో వినియోగించని దేవుళ్ల ఫొటోలు, విగ్రహాలు, క్యాలెండర్లు ఇతరత్రా వస్తువులు సేకరించేందుకు చేపట్టిన శిబిరం విజయవంతమైంది. ఉదయం 8 నుంచి సాయంత్రం 3గంటల వరకు ఈ శిబిరంలో దాదాపు 350కి పైగా ఫొటోలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, క్యాలెండర్లు, పూజా సామన్లు, విగ్రహాలను అందజేశారు

ఆచార్య మురళీధర్‌రావును అభినందిస్తున్న బ్రహ్మానందం

కవిత్వానికి వర్గ, వర్ణ భేదాలుండవు

- హాస్య నటుడు బ్రహ్మానందం

రవీంద్రభారతి, ఆగస్టు11: కవిత్వానికి వర్గ, వర్ణ బేధాలుండవని హాస్య నటుడు బ్రహ్మానందం అన్నారు. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్, ఆజో-విభో-కుందాళం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య ఏలూర్పి మురళీధర రావు రచించిన వాఙ్మయ చరిత్రలో కొన్ని వ్యాస ఘట్టాలు, విశేషాంశాలు పుస్తక పరిచయ సభ జరిగింది. తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు కవి ఆచార్య అనుమాండ్ల భూమయ్య అధ్యక్షతన జరిగిన సభలో ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ.. ఇలాంటి పుస్తకాలు తరతరాలకు తలమానికంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జేఎస్.మూర్తి, గిరి జమనోహర్, మాశర్మ, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, అప్పాజోస్యుల సత్యనారాయణ, కిన్నెర కార్యదర్శి ముద్దాళి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

ఖైరతాబాద్, ఆగస్టు 11: మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించి అసెంబ్లీలో చట్టబద్ధత చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. బంజారాహిల్స్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో తెలంగాణ మాదిగ సంఘాల సదస్సులో ఆయన మాట్లాడారు. 1994 జనాభా లెక్కల ప్రకారం మాదిగలు 7శాతం ఉన్నారని, 2014లో గత ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 12శాతం ఉన్నట్లు లెక్కలు వచ్చాయన్నారు. ఆ జనాభా లెక్కల ప్రకారం మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించకుంటే ఎస్సీ వర్గీకరణ జరిగినా ఎలాంటి లాభం ఉండదన్నారు. సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పునివ్వడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. త్వరలోనే పది లక్షల మంది మాదిగలతో నగరంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్, రేపల్లి మోహన్, సతీశ్ మాదిగ, డాక్టర్ చారకొండ వెంకటేశ్, గాయకుడు ఏపూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ నాయకురాలు మేరీ మాదిగ, అంబేద్కర్ సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు రాములు, ప్రొఫెసర్ దయాకర్, ప్రొఫెసర్ ముత్తయ్య, ప్రొఫెసర్ పురుషోత్తం, మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గడ్డ యాదయ్య, మాదిగ శక్తి అధ్యక్షుడు సురేందర్ సన్నీ, బోరెల్లి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

యువతికి ఆశ్రయం కల్పించాడని..

వెంగళరావునగర్,ఆగస్టు 11: బ్యాచిలర్స్ గదిలో యువతికి ఆశ్రయం కల్పించిన యువకుడిపై ఇద్దరు వ్యక్తులు బెదిరించి దాడికి పాల్పడంతో పాటు సెల్‌ఫోన్ లాక్కొని పోయిన ఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పెద్దపల్లి జిల్లాకు చెందిన జె.రోహిత్ (20) నెల రోజుల కిందట ఉద్యోగం కోసం నగరానికి వచ్చి.. ఎస్ఆర్ నగర్‌లోని బీకే గూడలో ఉంటున్న స్నేహితులైన అక్షయ్, మును తేజ, అరుణ్ కుమార్‌తో కలిసి అద్దె గదిలో ఉంటున్నాడు. రామగుండంకు చెందిన 22 ఏండ్ల యువతి ఉద్యోగం చేస్తూ.. ఎస్ఆర్‌నగర్‌లోని ఓ లేడీస్ హాస్టల్‌లో ఉంటున్నది. ఆరోగ్యం బాగాలేదని కొన్ని రోజుల నుంచి రోహిత్ ఉంటున్న గదిలో ఉంటుంది. స్థానికంగా టీ స్టాల్ నడిపే సమీరుద్దీన్, అతడి స్నేహితుడైన షేక్ అలీ కలిసి ఈ నెల 9వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో రోహిత్ ఉంటున్న గదికు వచ్చారు. బ్యాచ్‌లర్స్ ఉంటున్న గదిలో యువతిని ఎలా పెట్టుకుంటారని బెదిరించి కొట్టడంతో పాటు రోహిత్, అతడి స్నేహితుడికి చెందిన సెల్‌ఫోన్ తీసుకుని వెళ్లిపోయారు. మరుసటి రోజు ఉదయం తిరిగి రూమ్‌కు వచ్చిన ఇద్దరు వ్యక్తులు.. మరోసారి రోహిత్‌పై దాడికి పాల్పడ్డారు. ఈ ప్రాంతం వదిలి పెట్టి వెళ్లి పోవాలని బెదిరించారు. దీంతో రోహిత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. నిందితులైన సమీరుద్దీన్, షేక్‌అలీని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

నవాబ్ పేట ఎస్సైగా అరుణ్ కుమార్‌గౌడ్ బాధ్యతలు

నవాబుపేట, ఆగస్టు 11: నవాబ్ పేట్ మండల నూతన ఎస్సైగా ఆదివారం అరుణ్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఎస్ఐగా పనిచేసిన భరత్ భూషణ్ ఎస్సీ ఆఫీస్‌కు బదిలీ అయ్యారు. మండలంలో శాంతి భద్రతలను కాపాడు తానని ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపారు. నేరాలను అరికట్టడా నికి ప్రజలు కూడా సహకరించాలన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన..

కొడంగల్, ఆగస్టు 11: దౌల్తాబాద్ మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు వికారాబాద్ బంద్

వికారాబాద్, ఆగస్టు 11: బంగ్లాదేశ్‌లో జరుగుతున్న అల్లర్లను నిరసిస్తూ హిందూ ఐక్యవేదిక సోమవారం వికారాబాద్ పట్టణ బందుకు పిలుపు నిచ్చింది. ఈ మేరకె ఆదివారం ఆ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. బంగ్లాదేశ్‌లో నెలకొన్న హింసాత్మక పరిస్థితులు నిరసిస్తూ ఈ బంద్‌కు పిలుపునిచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. వికారాబాద్ రామ మందిరం నుంచి శాంతియుత ర్యాలీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. వికారాబాద్ పట్టణంలోని వ్యాపారస్తులు, విద్యాసంస్థలు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు ప్రతి ఒక్కరూ ఇందుకు సహకరించాలని కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి నా క్లయింట్ టాకూర్ హనుమాన్ సింగ్ తండ్రి సత్యనారాయణ సింగ్, ఠాగూర్ అనంత రామ్‌సింగ్ తండ్రి సత్యనారాయణ సింగ్, నివాసం కమ్మదనం మండలం ఫరూక్‌నగర్ జిల్లా రంగారెడ్డి గారి సూచనల మేరకు ఈ కింది బహిరంగ ప్రకటన చేయుచున్నాము.

నా క్లయింట్ యొక్క ఈ కింది షెడ్యూల్ నందు చూపబడిన భూమిని 1. కారుకొండ అంజయ్య తండ్రి సాయన్న 2.కారుకొండ అంజమ్మ భర్త అంజయ్య నివాసము కమ్మదనం మండలం మండలం ఫరూక్‌నగర్ రంగారెడ్డి జిల్లా అనువారు మోసపూరితంగా పట్టా చేయించుకున్నారు. అయితే ఈ మోసపూరితంగా చేయించుకున్న పట్టాను రద్దు చేయమని నాకు క్లయింట్ గారవ జిల్లా కోర్టులో డిక్లరేషన్ దావా వేశారు. ఈ దావా నంబర్ 192/2024గా ఉంది. ఈ దావా విచారణలో ఉండగా మోసపూరితంగా పట్టా చేయించుకున్నారు. వారు అట్టి భూమిని అక్రమంగ దావా ఉండబడిన విషయం చెప్పకుండా వేరే వారికి అమ్ముటకు ప్రయత్నం చేయుచున్నట్లు తెలుస్తుంది. కావున ఈ దావా గల భూమిని ఎవరు ఎలాంటి క్రయ విక్రయాలు చేయరాదని అలా చేస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలుపుతున్నాను.

షెడ్యూల్

రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్, మండల్ కమ్మదనం, గ్రామం సర్వేనెంబర్ 144/A ఇందుగల 10 ఎకరముల భూమి: తూర్పు: కల్లేపల్లి జంగయ్య, పడమర: వెంచర్, ఉత్తరము: రోడ్డు, దక్షిణము: వెంచర్

సం/- రాపోలు భాస్కర్, రాపోలు అభినవ్,
కె.సంతోష్, ఎన్.భాస్కర్, న్యాయవాదులు,
ఇ.నెం.16-2-740/7, రోడ్ నం.1 కళ్యాణ్ నగర్, గడ్డి అన్నారం,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ సెల్: 9848438029, 9394642029

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
PLOT FOR SALE
★ కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available,
ఫోన్: 8885731233, 9948033142.
NT- 326218
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్టు

నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలను మీడియాకు చూపిస్తున్న పోలీసులు

14 వాహనాలు స్వాధీనం

అల్లాపూర్, ఆగస్టు 11: జల్సాలకు అలవాటు పడి.. ద్విచక్ర వాహనాలు దొంగలిస్తున్న ఓ ముఠాను అల్లాపూర్ పోలీసులు అరెస్టు చేసిచ రిమాండ్ కు తరలించారు. ఇన్స్పెక్టర్ వెంకట్‌రెడ్డి కథనం ప్రకారం.. నానక్‌రాంగూడకు చెందిన చప్పిడి గణేశ్ (21), బాచుపల్లికి చెందిన పవన్‌కుమార్, గుబ్బల శ్రీరామ్ (20)తో పాటు మరో యువకుడు బాల్యమిత్రులు. ఈ మఠా రాత్రి సమయంలో చందానగర్, కేపీహెచ్‌బీ కాలనీ, మధురానగర్, ఫిలింనగర్, బాచుపల్లి, అల్లాపూర్, బోరబండ ప్రాంతాల్లో సంచరిస్తూ ఇండ్ల ముందు పార్కు చేసి ఉన్న ఖరీదైన ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్నారు. దొంగిలించిన వాహనాలను విక్రయించగా వచ్చిన డబ్బుతో జల్సాగా తిరుగూ ఈజీ మనికి అలావాటు పడ్డారు. ఇటీవల ఇదే తరహాలో అల్లాపూర్‌లో యమహా బైక్‌ను దొంగిలించారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. రెండు ద్విచక్ర వాహనాలపై అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు యువకులను గమనించిన పోలీసులు.. వారిని ఆపి తనిఖీ చేశాడు. వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు చూపించలేదు. దీంతో వారిని అదుపులోకి విచారించగా.. నగరంలోని అనేక పోలీసు స్టేషన్ల పరిధిల్లో బైకులు చోరీ చేసినట్టు ఒప్పుకున్నారు. నిందితుల వద్ద నుంచి 14 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు.

గ్రంథాలయాల్లో ఖాళీలు భర్తీ చేయాలి

ప్రభుత్వానికి నిరుద్యోగ అభ్యర్థుల వినతి

సుల్తాన్‌బజార్, ఆగస్టు 11 : 35 సంవత్సరాలుగా పౌర గ్రంథాలయాలలో ఎటువంటి ఉద్యోగ నియామకాలు జరుగలేదని, ప్రస్తుత జాబ్ క్యాలెండర్‌లో ఖాళీలను భర్తీ చేయాలని తెలంగాణ లైబ్రరీ స్టూడెంట్స్ అసోసియేషన్, లైబ్రరీ సైన్స్ నిరుద్యోగ అభ్యర్థులు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఆదివారం అప్జల్‌గంజ్‌లోని రాష్ట్ర, కేంద్ర గ్రంథాలయం ఆవరణలో రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళిని తెలంగాణ లైబ్రరీ స్టూడెంట్ అసోసియేషన్ ప్రతినిధులు ఆకుల సాయిలు, భార్గవ్, రమేశ్, శంకర్, సత్యనారాయణ కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. 35 సంవత్సరాల నుంచి పౌర గ్రంథాలయాలలో ఉద్యోగ నియామకాలు జరుగలేదని ఉద్యోగ ఖాళీలను 800-1000 పోస్టులకి తగ్గకుండా నోటిఫికేష